



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఫిబ్రవరి 25, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## 'ధరణి' దరఖాస్తులను పరిష్కరించండి

### తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటు

- ధరణి పోర్టల్ సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- ఆర్‌వోఆర్ చట్టంలోనే లోపాలు ఉన్నాయని నివేదించిన ధరణి కమిటీ
- వీలుంటే చట్టసవరణ చేద్దామని లేదంటే కొత్త చట్టం తెద్దామన్న సీఎం
- ప్రస్తుతం పోర్టల్‌ను నిర్వహిస్తున్న ఏజెన్సీపై సమగ్ర విచారణకు ఆదేశం

హైదరాబాద్: 'ధరణి'పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న 2.45లక్షల దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ధరణిపై ఏర్పాటైన కమిటీ చేసిన సూచనలకు అనుగుణంగా విధివిధానాలను రూపొందించాలని, రైతులు ఇబ్బందిపడకుండా దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని స్పష్టం చేశారు. తహసీల్దార్ కార్యాలయాల స్థాయిలో మార్చి తొలివారంలోనే దరఖాస్తుల పరిష్కారానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం సీఎం రేవంత్ రాష్ట్ర సచివాలయంలో ధరణి పోర్టల్‌పై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్‌కుమార్, రేమండ్ పీటర్, నవీన్ మిట్టల్, మధుసూదన్, రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎంఆర్వో ప్రాజెక్టు డైరెక్టర్ వి.లచ్చిరెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరణి కమిటీ ప్రాథమిక నివేదికను అందజేయగా.. కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్ ఆ వివరాలతో

(మిగతా 2వ పేజీలో)



## 317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ

- చైర్మన్‌గా మంత్రి రాజనర్సింహ, సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల, పొన్నం
- వివాదాలు, ఉద్యోగుల అభ్యంతరాలపై కమిటీ అధ్యయనం
- జీవో 46పై కూడా కమిటీ పరిశీలన

## 27 నుంచి మరో 2 గ్యారంటీల అమలు



- చేవెళ్ల సభలో ప్రియాంకా గాంధీతో రెండు గ్యారంటీలకు శ్రీకారం
- డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి
- సూర్యాపేట జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు భట్టి శంకుస్థాపన

## తెలంగాణలో 621 కోట్ల రైల్వే అభివృద్ధి పనులు



- రేపు జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోదీ
- 15 అమృత్ భారత్ స్టేషన్లు, 17 రైల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్‌ల నిర్మాణానికి శ్రీకారం
- ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి కిషన్‌రెడ్డి ధన్యవాదాలు




## కారణాలు చూపకుండా పరిధి విభజన సరికాదు

రాష్ట్ర వినియోగదారుల కమిషన్ నిర్ణయంపై తీర్పులో హైకోర్టు

## వీఐపీల డ్రైవర్లకు ఫిట్‌నెస్ పరీక్షలు

- సుమోటోగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తాం
- పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తాం



- గాంధీభవన్ చిట్‌చాట్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆ డ్రైవర్లను కొనసాగిస్తారా లేదా అన్నది వీఐపీల ఇష్టం
- మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగింది
- వెయ్యి కొత్త బస్సులు వస్తున్నాయి.. ఆర్టీసీ స్థలాలను పరిరక్షిస్తాం

హైదరాబాద్: రాష్ట్రంలోని ముఖ్యమైన వ్యక్తుల (వీఐపీ) డ్రైవర్లకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. చిన్నచిన్న తప్పిదాలతో వీఐపీలు ప్రాణాలు కోల్పోతున్నారని.. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి ఘటన నేపథ్యంలో రవాణా శాఖ సుమోటోగా ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. వీఐపీలంతా తమ డ్రైవర్లకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాలని కోరుతూ లేఖలు రాస్తామన్నారు. ఈ జాబితాలో చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, రాజకీయ నాయకులు ఉంటారని వివరించారు. వారి డ్రైవర్లకు అన్ని జిల్లాల్లో ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించేందుకు రెండు, మూడు రోజుల్లో ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పరీక్షల అనంతరం డ్రైవర్లకు సర్టిఫికెట్లు జారీ చేస్తామని, వారిని కొనసాగించుకోవాలా వద్దా అనేది వీఐపీల ఇష్టమని చెప్పారు. పొన్నంప్రభాకర్ శనివారం గాంధీభవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం వల్ల

(మిగతా 2వ పేజీలో)



## ముగిసిన మేడారం మహా జాతర

## వన ప్రవేశం చేసిన సమ్మక్క, సారలమ్మ

- ఫిబ్రవరి 21న ప్రారంభమైన మేడారం జాతర
- నాలుగు రోజుల పాటు ఉత్సాహభరిత వాతావరణంలో అతిపెద్ద గిరిజన పండుగ
- అమ్మవార్లను సందర్శించుకున్న 1.40 కోట్ల మంది భక్తులు

రెండేళ్లకోసారి వచ్చే మేడారం మహా జాతర నేటితో ముగిసింది. ఫిబ్రవరి 21 నుంచి జరుగుతున్న ఈ జాతర సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లు వన ప్రవేశం చేయడంతో పూర్తయింది. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా మేడారం జాతర గుర్తింపు పొందింది. ఈ నాలుగు రోజుల్లో అమ్మవార్లను 1.40 కోట్ల మంది భక్తులు దర్శించుకున్నట్టు భావిస్తున్నారు. ఇవాళ చివరి రోజు కావడంతో భక్తులు మరింతగా పోటెత్తారు. అమ్మవార్ల గద్దెల వద్ద విపరీతమైన రద్దీ నెలకొంది. కాగా... సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిరూపాలను గద్దెలపై ఉంచి ఆలయాలకు ఊరేగింపుగా తీసుకెళ్లారు.

## తొలి జాబితా ప్రకటించిన టీడీపీ, జనసేన

- 94 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ
- 5 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన జనసేన
- జాబితాలో 63 మంది గ్రాడ్యుయేట్లు, 30 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు



# ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆటపాటలతో భారీర్యాలీ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 24:- (వార్త మిర్రర్) : గిరిజనుల ఆరాధ దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి ఆర్డిఓ కార్యాలయం, పోస్ట్ ఆఫీస్, రాజీవ్ చౌక్, ఆర్టీసీ బస్టాండ్, తెలంగాణ చౌరస్తా మీదుగా ఎన్ఎస్పి క్యాంపు లోని సంత్ సేవాలాల్ భవన్ మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్య నాయక్ భవన్ వరకు సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఆటపాటలతో నృత్యాలు చేస్తూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు తండా నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. మహా భగ్ బండారు కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ ఆర్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రరాంచందర్ నాయక్ లు మాట్లాడుతూ ఉత్తమ సమాజ స్థాపకుడు సంత్ సేవాలాల్ అని సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలన్నారు. గురు కోయల్ రమేష్ మహారాజ్ మాట్లాడుతూ గిరిజనులంతా ఏకతాటిపై నడిచి సేవాలాల్ ఆశయాలను ఆచరణలో అమలు చేయాలన్నారు. ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ దైవం సంత్ సేవాలాల్ అన్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ధైర్య సహాసాలకు ప్రతీకగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ బంజారా గిరిజనులకు ఆదర్శమన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన బాటలో గిరిజన యువత నడవాలన్నారు. కార్యక్రమంలో దామరచర్ల ఎంపీపీ నందిని రవితేజ, డిటిడబ్లుఓ రాజ్ కుమార్, టిపిసిసి సభ్యులు చిరుమరి కృష్ణయ్య, తహసిల్దార్ హరిబాబు, ఆర్ఐ సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు దేశిడీ శేఖర్రెడ్డి, రవి నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రామకృష్ణ, బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రతన్ సింగ్ నాయక్, మాజీ సర్పంచులు నాగునాయక్, ఉషానాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సిద్దునాయక్, ఎంఇఓ మాలోతు బాలాజీనాయక్, మంగ్యా నాయక్, వెంకన్న, భీమ్లా నాయక్, బాలునాయక్, లక్ష్మణ్ నాయక్, గోపినాయక్, ఎల్ఐసి నాయకులు భీమ్లా నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్



మాలోతు దశరథనాయక్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ వైస్ ఎంపీపీ బాలునాయక్, ఎస్బిఐ మేనేజర్ నాణిక్యనాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సైదులు నాయక్, ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పరాంగి రాము, బాలాజీనాయక్, అంజిరెడ్డి, మోహన్ నాయక్, మాన్యనాయక్, భాస్కర్ నాయక్, మురళి ముదిరాజ్, డివైఎఫ్ఐ నేతలు రవినాయక్ నాగునాయక్, కృష్ణా నాయక్, హరి నాయక్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, అర్జున్, సీపీఐ నాయకులు లింగానాయక్, మంగానాయక్, డాక్లా నాయక్, పాల్గొన్నారు.

# యాదాద్రి పవర్ ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వ ప్రత్యేక పాలసీ

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మిర్యాలగూడ ,వార్త మిర్రర్:-24 (వార్త మిర్రర్) : యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తిచేయాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వము అన్ని విధాలుగా సహకరిస్తుందని అన్నారు. శనివారం రాష్ట్ర మంత్రుల బృందం హైదరాబాద్ బేగంపేట నుండి హెలికాప్టర్లో డిప్యూటీ ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దామరచర్ల మండలం నుండి వీర్లపాలెం గ్రామంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుకు చేరుకున్నారు. వీరిని సి ఎం ఓ రిజ్వీ, జిల్లా కలెక్టర్ హరి చందన, ఎస్పీ చందనా దీప్తి లు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంత్రులకు పూల బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. మంత్రుల బృందం అధికారులు పవర్ ప్లాంట్ లో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం సీఎం ఓ గెస్ట్ హౌస్ లో ఉన్నతాధికారులతో ప్రాజెక్టు పనుల సమీక్ష సమీక్షలో మంత్రులు సంబంధిత అధికారులను థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణ యూనిట్ పనుల నిర్మాణం ఎంతవరకు జరిగిందో, బొగ్గు రవాణాకు రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తాయో, గతంలో భూ నిర్వాసితుల చెల్లింపులో జరిగిన లెక్కలు ఇంకా ఎంతమంది నిర్వాసితులకు పరిహారం చెల్లించారు. అలాగే గతంలో జరిగిన పనులకు చెల్లింపులు విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ పనులపై హైదరాబాదులో సమీక్ష జరిపామని, కానీ ప్రత్యక్షంగా పర్యవేక్షించి పనులను వేగవంతం చేయడానికి ప్లాంటును సందర్శించామని అన్నారు. ప్రపంచమంతా గ్రీన్ పవర్ కోసం కృషి చేస్తుంటే గత ప్రభుత్వం థర్మల్ విద్యుత్తు ప్లాంటు నిర్మాణం చేపట్టి, పనులను కాలయాపన చేయడంతో నిర్మాణ వ్యయం పెరిగి రాష్ట్ర ఖజానాపై భారం పడిందని అన్నారు. ప్రస్తుత స్థానికంగా స్కిల్ నైపుణ్యం ఉన్న యువతకు పవర్ ప్లాంట్ లో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రపంచ దేశాలు గ్రీన్ పవర్ ఉత్పత్తికి కృషి చేస్తుంటే, గత ప్రభుత్వం థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్మాణాలు నత్త నడకన పనులు చేపట్టి అనుకున్న అంచనాల కన్నా అధిక వ్యయంతో రాష్ట్ర ఖజానాపై పెను భారం మోపారన్నారు. గ్రీన్ పవర్ విద్యుత్తు ఉత్పత్తి కాకముందే, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లు లో విద్యుత్తు ఉత్పత్తి జరగాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో సహకారాలు అందిస్తామని, ఇక్కడ లభించే సంపద రాష్ట్ర ప్రజలందరికీ అని అన్నారు. ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఇటీవల ఈ పవర్ ప్లాంట్ ప్రాజెక్టుపై విజిలెన్స్ అధికారులు భూ నిర్వాసితుల విషయంలో దాడులు జరిపిన తర్వాత రాష్ట్ర మంత్రివర్గం ఈ ప్రాజెక్టు సందర్శన తో గతంలో జరిగిన అవినీతి విషయం బయట పడనున్నదని విషయం బహిర్గతం, ఈ కార్యక్రమంలో జెన్కో డైరెక్టర్ అజయ్ రెవెన్యూ అదనపు జిల్లా కలెక్టర్ జే శ్రీనివాసు, వైటిపిఎస్ ఏఈ సమ్మయ్య, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, బీహెచ్ఈఎల్ అధికారులు, డి.ఎస్.పి, కె. రాజశేఖర్ రాజు ,కాంగ్రెస్ నాయకులు జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, పొదిళ్ల శ్రీనివాసు, నూకల వేణుగోపాల్ రెడ్డి, పగిడి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాస్‌పోర్టు ఈ సేవాకేంద్రంలో అగ్నిప్రమాదం

### షార్ట్ సర్క్యూట్ కారణం..

### కాలిబూడిదైన సామగ్రి, కంప్యూటర్లు, ఫైళ్లు

కామారెడ్డి టౌన్: కామారెడ్డి జిల్లాకేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయ ఆవర ణలో ఉన్న పాస్‌పోర్టు ఈ సేవాకేంద్రంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. శనివారం ఉదయం ఏడున్నర గంటల సమయంలో కా ర్యాలయంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు పోస్టల్ అధికారులకు, ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఈ ప్రమాదంలో సామగ్రి తోపాటు కంప్యూటర్లు, ఇన్వర్టర్లు, బ్యాట రీలు, ఫైళ్లు పూర్తిగా కాలిపోయాయి. ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. గది పక్కనే పోస్టల్ శాఖ ఉత్తరాల గది ఉండటంతో హుటాహుటిన సిబ్బంది ఆ ఉత్తరాల సంచులను బయటకు తీసుకువచ్చి ఎదురుగా ఉన్న ప్రధాన కార్యాలయంలోకి తరలించారు. పాస్‌పోర్టు ఈ సేవాకేంద్రంలో మాత్రం అంతా అగ్నికి ఆహుతైంది. పాస్‌పోర్టులకు సంబంధించి అన్ని వివరాలు ఆన్‌లైన్‌లో నమోదై ఉంటాయని, ఫైళ్లు ఎప్పటికప్పుడు తరలిస్తామని, ఎలాంటి డేటా, ముఖ్యమైన ఫైళ్లు నష్టపోలేదని, ఫర్నిచర్, కంప్యూటర్లు కాలిపోవడంతో స్వల్ప నష్టం వాటిల్లిందని పోస్టల్ శాఖ అధికారి రాజు తెలిపారు.

### 26 నుంచి కామారెడ్డి పీవోపీఎస్కేలో కార్యకలాపాలు నిలిపివేత

రాంగోపాల్‌పేట్ (హైదరాబాద్): కామారెడ్డిలోని పోస్టాఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రంలో నిర్వహణ కారణాలతో ఈ నెల 26 నుంచి కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జె. స్నేహజ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 26 నుంచి అపా యింట్మెంట్లు బుక్ చేసుకున్న దరఖాస్తుదారులు వాటిని రీ షెడ్యూల్ చేసుకునే ఆప్షన్లను ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం తెలియచేస్తామన్నారు.

## 'హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్యమా?'



హైదరాబాద్: తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది అని కాంగ్రెస్ చెప్తోందని, నిజంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలు, ఎదురిస్తే కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మండిపడ్డారు. ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'జర్నలిస్ట్ శంకర్‌పైన దాడి చేసి హత్య చేసే ప్రయత్నం చేశారు. సాయి రామ్ రెడ్డి హస్తినాపురం కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కి చెందిన అనుచరుడు. పథకం ప్రకారం శంకర్‌ను చంపాలని చూశారు. గొడవపడినట్టు ఇద్దరు మహిళలను పెట్టి పథకం ప్రకారం చేశారు. పాశవికంగా శంకర్‌పై దాడి జరిగింది. ఈ దాడిని అందరూ ఖండించాలి. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?. అక్షరంతో ప్రశ్నిస్తే ఆయుధంతో దాడులు చేస్తారా?. హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్యమా?'అని బాల్క సుమన్ ప్రశ్నించారు.

### తెలంగాణలో ఎమర్జెన్సీని తలపిస్తోంది: క్రాంతి మాజీ ఎమ్మెల్యే

'ఇది ప్రజా పాలన లాగా లేదు, ప్రతీకారంతో జరుగుతున్న పాలన లాగా కనిపిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రమేయం లేకుండా తెలంగాణ వచ్చిందనే ప్రతీకారం ఉన్నట్టు ఉంది. అనేక మందిపై కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజలు ఇలాంటి దాడులు గమనించాలి. ప్రజలకు సుపరిపాలన అందించే ఉద్దేశ్యం లేదు. ఇలాంటి దాడులను ఖండిస్తున్నాం'అని క్రాంతి మండిపడ్డారు.

# మల్కాజిగిరిబరిలో ఈటల?



8 ఎంపీ సీట్లలో

అభ్యర్థిత్వాలపై ఏకాభిప్రాయం..

వీటిలో 3 చోట్ల సిట్టింగ్‌లే ఖరారు!

రాష్ట్ర ముఖ్య నేతలతో

నడ్డా, అమిత్ షా కీలక భేటీ

29న పార్లమెంటరీ

పార్టీ భేటీలో

8-9 పేర్లు ప్రకటించే అవకాశం

హైదరాబాద్: సార్వత్రిక ఎన్నికల సంసిద్ధతలో భాగంగా బీజేపీ కోర్ కమిటీ తెలంగాణలో పార్టీ బలాబలాలపై రాష్ట్ర నాయకత్వంతో మేధోమథనం చేపట్టింది. పార్టీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా విడుదలకు సంబంధించి కసరత్తు నిర్వహించింది. శనివారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బీఎల్ సంతోష్.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సహా ఇతర కీలక నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలోని 17 లోక్‌సభ సీట్లలో పార్టీ పరిస్థితిపై నేతల అభిప్రాయాలు తీసుకున్నారు. అభ్యుర్థుల ఎంపికపై ప్రాథమిక కసరత్తు పూర్తి చేసినట్లు పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా సికింద్రాబాద్-జి.కిషన్‌రెడ్డి, కరీంనగర్-బండి సంజయ్, నిజామాబాద్-ధర్మపురి అర్వింద్, మహబూబ్‌నగర్-డీకే అరుణ, చేవెళ్ల-కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మల్కాజిగిరి-ఈటల రాజేందర్, మెదక్-ఎం.రఘునందన్‌రావు, భువనగిరి-బూర నర్సయ్యగౌడ్ అభ్యర్థిత్వాలపై ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టుగా పార్టీ నాయకులు చెబుతున్నారు. ఆయా పేర్లకు నడ్డా, షా ఆమోదముద్ర వేసినట్లు సమాచారం. ఇవి కాకుండా మరో రెండు సీట్లలోనూ విజయావకాశాలు మెండుగా ఉన్నాయని అంచనా వేస్తున్నట్లు తెలిసింది. ఈ నెల 29న జరిగే బీజేపీ పార్లమెంటరీ పార్టీ భేటీ తర్వాత 8 లేదా 9 స్థానాలకు అభ్యర్థులను అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయోధ్యలో రామమందిర నిర్మాణం తర్వాత రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరిగిందని, గతంలో ఓడిపోయిన స్థానాల్లో పార్టీ బలం పుంజుకుందని ఈ భేటీలో రాష్ట్ర నేతలు పార్టీ పెద్దలకు వివరించినట్లు సమాచారం. ఐకమత్యంతో పనిచేసి రాష్ట్రంలోని 17 స్థానాల్లో విజయం సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు రాష్ట్ర నేతలకు దిశానిర్దేశం చేశారని తెలిసింది. ఈ సమావేశంలో పార్టీ నేతలు బండి సంజయ్, డా. కె.లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల రాజేందర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) చంద్రశేఖర్ తివారీ పాల్గొన్నారు.

### మెజారిటీ సీట్లు గెలుస్తాం: కె. లక్ష్మణ్

లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ సీట్లు గెలుస్తామని.. గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ చెప్పారు. పార్టీ జాతీయ నేతలతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో యాత్రలు, సభలపై అగ్రనేతలతో చర్చ జరిగిందని పేర్కొన్నారు.

# నిజాం షుగర్స్ పునఃప్రారంభానికి కట్టుబడి ఉన్నాం



బోధన్: నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి, నిజాం షుగర్స్ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధం బాబు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో ఫ్యాక్టరీలను తెరిపించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేయడానికి ఫ్యాక్టరీ సందర్శనకు వచ్చామని పేర్కొన్నారు. శనివారం బోధన్‌లోని ఫ్యాక్టరీని కమిటీ సభ్యులు సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన ఫ్యాక్టరీ ఆవరణలో చెరుకు రైతులతో సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రైతులు, కార్మికుల శ్రేయస్సు కోసం ఫ్యాక్టరీని తెరిపించి లాభాల బాటలో నడిపేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. రైతులకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటికే వ్యవసాయ, పారిశ్రామికరంగ నిపుణులతో చర్చిస్తున్నామని వివరించారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు, పెట్టుబడి సాయం, వడ్డీ లేని రుణాలు వర్తింపజేసేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఫ్యాక్టరీలను ప్రభుత్వమా లేక సహకార విధానంలోనా లేక ప్రైవేటు రంగంలోనా ఎలా నడపాలో ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. నిపుణులతో చర్చించి తుది నిర్ణయం తీసుకొనేందుకు ఆలోచించకపోతే నిజాం షుగర్స్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులా అవుతుందని వ్యాఖ్యానించారు.

### మార్పు చేసి చూపుతాం..

ప్రజలు ఆకాంక్షించిన మార్పును చేసి చూపుతామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ నెల 27న రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకా గాంధీ ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. హైదరాబాద్ శివారులో జిల్లాలు, ముఖ్య పట్టణాలను కలుపుతూ రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మించేందుకు ముందుకు వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, నిజాం షుగర్స్ ఎండీ డాక్టర్ మక్సూద్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు.



## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన టాలీవుడ్ సినీ నటుడు టార్జాన్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 24: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మాఘ పూర్ణిమ శనివారం టాలీవుడ్ సినీ నటుడు టార్జాన్ (లక్ష్మీనారాయణ) వనజ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రధాన పూజారులు ప్రమోద్, సాయిశివ టార్జాన్ కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సదానందం గౌడ్, టార్జాన్ కు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. టార్జాన్ మాట్లాడుతూ మరకత శివాలయాన్ని ఒక్కసారి దర్శించుకుంటే వంద రెట్లు దర్శించుకున్నట్లు అని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ వైస్ చైర్మన్ హనుమంతు, విక్రమ్, భానుశ్రీ ఉన్నారు.




## డా: ధర్మ నాయక్ ని కలిసిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు

### భూక్య సంతోష్ నాయక్, ధీరవత్ రవి నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఅంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ధర్మనాయక్ తన చాంబర్లో కలిసిన లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్,రాష్ట్ర నాయకులు దిరవత్ రవి నయక్, ఈ సమావేశంలో జాతి అభివృద్ధి గురించి, విద్యార్థుల చదువు వారి భవిష్యత్తు గురించి, విద్యా వ్యవస్థపై అవగాహన కల్పించే విధంగా మారుమూల తండాల్లో ప్రతి గ్రామంలో పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాల్సిందిగా వివిధ పలు అంశాలపై చర్చించడం జరిగింది. ధర్మానాయక్ సార్ అనేక సూచనలు తన సలహాలు జాతి అభివృద్ధికి తోడ్పడే విధంగా తన వంతు కృషి ఉంటుందని తెలియజేశారు



## మేడారం లో కొలువు దీరిన సమ్మక్క- సారలమ్మలను దర్శించుకున్న ఉప్పరి శేఖర్ సగర, వాసు చంద్ర సగర

### వనదేవతలకు "బంగారం "అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీకలుగా ఆసియా ఖండంలోనే ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క- సారలమ్మ వన దేవతల మహా జాతరని సందర్శించి సమ్మక్క- సారాలమ్మలకు బంగారం ముక్కును సమర్పించి.వనదేవతల ఆశీర్వాదాలు తీసుకున్న తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, హనుమకొండ ఆర్డిఓ వాసు చంద్ర సగర, ఈ కార్యక్రమంలో సగర సంగం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు





## భీమ్ భరత్ ను కలిసిన బిఆర్ఎస్ కౌన్సిలర్ దంపతులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 24: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి లను శనివారం శంకర్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ రెండవ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ దంపతులు నగరంలోని భీమ్ భరత్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కౌన్సిలర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎజాస్, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, పెంటారెడ్డి, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్ ఉన్నారు



## బిఆర్ఎస్ పార్టీకి షాక్ ల మీద షాక్

### ఎన్నికల వేళ పార్టీ మారుతున్న నాయకులు: భీం భరత్ సమక్షంలో చేరికలు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 24: (వార్త మిర్రర్ న్యూస్): తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన నాటి నుంచి మాజీ సీఎం కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్ పార్టీకి వరుసగా దెబ్బమీద దెబ్బ తగులుతున్నాయని చేవెళ్ల నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. తాజాగా శంకర్‌పల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పొట్టాన్ని పొడుగోడు పొడుగోన్ని కొడితే.. పోశమ్మ కొట్టిందట.. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, నాయకులను పార్టీలో చేర్చుకొని హస్తం పార్టీని కోలుకోలేని దెబ్బకొట్టిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అదే గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటుందని భీమ్ భరత్ అన్నారు. ఓవైపు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, మరో వైపు బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతలతో పాటు గతంలో కాంగ్రెస్ లో ఉన్న నాయకులంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేరికలకు సంబంధించి గేట్లు తెరవడంతో బీఆర్ఎస్ నేతలు, నాయకులంతా కాంగ్రెస్ పార్టీలో చేరిందుకు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో శనివారం ఆలంఖాన్ గూడ మాజీ సర్పంచ్ లు సౌమ్య వెంకటేష్, అనంత్ రెడ్డి లు భీం భరత్ సమక్షంలో తమ అనుచరులు 50 మంది కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా భీం భరత్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భీం భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద నమ్మకంతో, అదే విధంగా తన మీద నమ్మకంతో పార్టీలో చేరుతున్న వారికి స్వాగతం అంటూ ఆయన వ్యాఖ్యానిస్తూ, పార్టీలో చేరుతున్న నాయకులు పాత కొత్త వారిని సమన్వయం చేసుకుంటూ పార్టీని ఇంకా బలోపేతం చేయాలని, అదే విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ చేరికల కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్, బుచ్చిరెడ్డి, కృష్ణ, వెంకటయ్య, జైపాల్, కిషోర్, రామచందర్, రఘు, భరత్, శ్రీకాంత్, ప్రభాకర్, నర్సింలు, కిష్టయ్య, గోపాల్, శ్రీకాంత్, చందు, నితీష్ ఉన్నారు.




## కిడ్ షైన్ స్కూల్ ను ప్రారంభించిన వికారాబాద్ జడ్పీ చైర్మన్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 24: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధి మోకిల గ్రామ శివారులో నూతనంగా నెలకొల్పిన కిడ్ షైన్ గ్లోబల్ స్కూల్ రెండవ బ్రాంచ్ ను వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్కూల్లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రత పూజలో వికారాబాద్ జడ్పీ చైర్మన్ పాల్గొన్నారు.చైర్మన్ ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్కూల్ యజమానులు శాలిని శేఖర్ గౌడ్ లను జడ్పీ చైర్మన్ అభినందించారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మండలానికి ఒక బ్రాంచ్ ప్రారంభించాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి,, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, ప్రవీణ్ గౌడ్, భీమ్ గౌడ్, భాస్కర్ గౌడ్, మల్లేష్ గౌడ్, శివ, స్రవంతి, ప్రియాంక, శ్రీకాంత్, శివ, రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.



## ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి భారీగా నిధులు

### ఈసీఐఎల్ లో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

### జంక్షన్ల అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు

### మొన్నటికి మొన్న10 కోట్ల నిధులు విడుదల

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 24:ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.నియోజకవర్గం అభివృద్ధినే లక్ష్యంగా నిధులు కేటాయింపుతో పాటు అభివృద్ధి పనులను,నియోజకవర్గంలోని జంక్షన్ల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 5 కోట్ల నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈసీఎల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ప్రభుత్వం వచ్చి రెండు నెలలు నిండక ముందే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు దశల వారీగా కేటాయిస్తున్నట్లు పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఇటీవల రూ.10 కోట్ల నిధులను అభివృద్ధి పనుల కోసం కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.నియోజకవర్గంలో జంక్షన్ల అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేసినట్లుగా చెప్పారు.లిజంక్షన్ల అభివృద్ధి కోసం మళ్లీ నిధులుఈసీఐఎల్ జంక్షన్ కు రూ.1.05కోట్లు,రాధిక జంక్షన్ కు రూ.90లక్షలు,ఎన్.ఎఫ్.సి చౌరస్తాకు రూ.66లక్షలు,మల్లాపూర్ చౌరస్తాకు రూ.1.13కోట్లు,నాచారం జంక్షన్ రూ.55 లక్షలు చొప్పున నిధులు విడుదలయ్యాని చెప్పారు.మల్లపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ,మానిక్ చంద్ బీటీ రోడ్ కొరకు 54 లక్షలు కేటాయించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు మొదలైందన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాప్రా,చెర్లపల్లి కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి,బొంతు శ్రీదేవి,మాజీ కార్పొరేటర్ ధన్పల్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి,అంజి రెడ్డి,గుర్రాల సంతోష్ రెడ్డి,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి,పెద్ది శ్రీనివాస్ గుప్తా,కృష్ణ రెడ్డి ,పెద్ది నాగరాజ్,ప్రసాద్,అజీజ్, విట్టల్, శివ ,పూర్ణ, రాకేష్, రమాకాంత్,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు మెచ్చిన నాయకుడవు నీకు మంత్రి పదవి ప్రాప్తిరస్తు

### తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రిగా త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో త్వరలో హోం శాఖ మంత్రిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని, పార్టీ అధినాయకత్వం, నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నుంచి సమాచారం రాబోతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి,, ఈ సమాచారం కూడా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాచారం అందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందంతో ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పార్టీ నాయకులు ఎన్నో ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్" ఇద్దరూ" మంత్రి పదవుల్లో ఉంటే ఉమ్మడి నల్లగొండ జిల్లా, తో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు చెప్తున్నారు. త్వరలో మంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవానికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు సిద్ధంగా ఉండాలని ఇప్పటికే పలువురు నేతలు ప్రకటిస్తూనే ఉన్నారు. వేచి చూడాలి ఫిబ్రవరి లోనా మార్చిలోనా.



## ఏసిపి ఆర్డీవో లకు ఘనంగా సన్మానం

### సన్మానించిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 24యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డిని అలాగే ఆర్డీవో శేఖర్ రెడ్డిని శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిశుభాకాంక్షలు తెలిపిశాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.ఈ కార్యక్రమంలో జక్కా జంగారెడ్డి జక్క మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 24:వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చల్లపల్లి డివిజన్లో నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సంబంధిత అధికారులకు సూచించారు.యుజీడి,వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు.కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ పరిధిలోని డెక్కన్ కాలనీ, కుషాయిగూడ,ఓల్డ్ విలేజ్,శ్రీ గణేశ్ కాలనీ,ఐజి కాలనీ,నేతాజీ నగర్ కాలనీ వివిద కాలనీలలో యుజిడి,నీటీ సమస్యలు పై కాలనీ వాసులు ఇబ్బంది పడకూడదని సూచించారు.పలు కాలనీలలో మాన్ హెూల్ కవర్స్ లేని కారణంగా పలు కాలనీ ప్రజలకు అంటు రోగాల బారిన పడుతున్నారని,యుజిడి పనులు ఎమర్జెన్సీగా మొదలు పెట్టాలని,మాన్ హెూల్ కవర్స్ వెంటనే అమర్చాలని ఆదేశించారు.ప్రస్తుతం కాలనీ పరిధిలో పనిచేయ్యకుండా ఉన్న పవర్ బోర్లను వెంటనే రిపైర్ చేయాలని, అవసరమైన కాలనీలలో వాటర్ ట్యాంకుల ద్వారా నీరు అందచేయాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏఈఈ రోహిత్,స్థానిక నాయకులు బాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

### "ఘనంగా స్వపరిపాలనాదినోత్సవాన్ని నిర్వహించుకున్న విద్యార్థులు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున విద్యార్థి స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా వై జ్యోతి, జిల్లా విద్యాశాఖాధికారినిగా సత్య, జిల్లా కలెక్టరుగా రశ్మిత, మండల విద్యాశాఖాధికారినిగా దుర్గాభవాని, సర్పంచ్ గా సంతోష్ రెడ్డి,వివిధ పాత్రలకు అనుగుణంగా తదితరులు నటించారు. ఈ స్వపరిపాలనాదినోత్సవా కార్యక్రమాన్ని ఉపాధ్యా యబృందము పర్యవేక్షించారు. .ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతి నిధులుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు డి.అరవిందరాయుడు, ఉపాధ్యాయులు యం. శ్రీధర్ రావు, శ్రవణ్ కుమార్, హరిత, సునీత మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మామిడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

## ఉద్యానవన శాఖ అధికారి ఏం.స్పందన

వార్తా మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 24దీర్ఘకాలిక మరియు అకాల వర్షాలతో మామిడి తోటలను పురుగులు ఆశిస్తాయని మామిడి తోటలను తీవ్రంగా నష్టపరుస్తాయని రోజు రోజుకు వీటి ఉధృతి ఎక్కువగా ఉంటుందని జగిత్యాల జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని ఎం. స్పందన అన్నారు. శనివారం రోజున రాయికల్ మండలం లోని మూటపల్లి, కట్కాపూర్ గ్రామంలోని మామిడి తోటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి తోటల్లో చేపట్టే యాజమాన్య లోపం విధానాన్ని బట్టి తామర పురుగులు, తేనెమంచు పురుగులు, ఆకు జల్లెడ గూడు పురుగులు ఉధృతి జరుగుతుంది. రైతులు తమ తోటలలో ప్రస్తుతం ఉన్నటువంటి చీడపీడలను గుర్తించి క్రింద తెలిపిన మందును పిచికారి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం మామిడి తోటలకు ఆశించిన చీడ పీడల వివరములు, వాటి నివారణ పద్ధతులు వివరించారు. పురుగులుజి1 తేనె మంచి పురుగు ఈ పురుగులు గుంపులుగా చేరి లేత ఆకులు పుష్పగుచ్చాలు పూలు, పిందెల నుండి రసాన్ని పీలుస్తాయి. దీనివలన పూత, పిందే వాడి రాలిపోతాయి. అంతేకాకుండా ఈ పురుగులు విసర్జించిన తేనె లాంటి పదార్థం పై మసి కారణమైన శిలీంద్రాలు పెరుగుతాయి. దీనివలన ఆకులపై పూత మరియు కాయలపై నల్లని మసి ఏర్పడుతుంది. తోటలలో కలుపు ఎక్కువగాను వాతావరణం మబ్బుగా ఉండి గాలిలో తేమశాతం ఎక్కువగాను ఉష్ణోగ్రత తక్కువగాను ఉన్నప్పుడు ఈ పురుగు ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ పురుగుల వలన 20 నుండి 100% వరకు నష్టం వాటిల్లుతుంది. నివారణ 500 లీటర్ల నీటికి ల్యాండ్ సైహ లోత్రిన్ ప్లస్ తయో మిథాక్సాం కాంబినేషన్లో గల పురుగుమందు 250 ఎం.ఎల్ (ఆలిక జపాక్ తయో స్టార్ మొదలగు బ్రాండ్లు) ం హెక్సా కోనజోల్ 1 లీటర్ం ప్లానోఫిక్స్ 100 ఎంఎల్ చొప్పున కలిపి గాలి ఎక్కువ లేని సమయంలో స్ప్రే చేసుకోవాలి. పూత పూర్తిగా విచ్చుకోక ముందే పిచికారి చేయాలి. పూత బాగా ఉన్నప్పుడు పిచికారి చేయడం వల్ల పుప్పడి రాలి పరపరాగ సంపర్కానికి తోడ్పడే కీటకాలు నశిస్తాయి. 2 ఫ్లవర్ వెబ్బర్ఈ పురుగు లార్వాదశలో ఉన్నప్పుడు లేత గులాబీ రంగులో లేదా తెలుపు రంగులో ఉండి బియ్యం గింజ సైజులో ఉండి పూతకు విపరీతమైన నష్టం కలిగిస్తుంది. పూత అధికంగా రావడం మరియు గుబురుగా ఉండడం వలన ఇవి గూడు అల్లుకొని పూతకాండంలోకి వెళ్లి నష్టం కలిగిస్తాయి. వీటి నివారణకు విప్రో నిల్ ం ఇమిడాక్లోఫ్రీడ్ కాంబినేషన్ లో గల పురుగుమందు 250 జి ఎం (పోలీస్, లేసెంట, ఫ్యూషన్, లస్టర్ మొదలగు బ్రాండ్లు) స్ప్రే చేసుకోవాలి. 3. తామర పురుగులుఈ తామర పురుగులు పుష్పగుచ్ఛములపై పిందెలపై చర్మం గీకి రసం పీల్చడం వలన వక్క రంగులో చర్మం బీటలు వారి రాతి మంగు ఏర్పడి కాయ నాణ్యత పడిపోతుంది. నివారణజిఈ పురుగుల నివారణకు లాంద సైహ లోత్రిన్ 1 ఎం ఎల్ లేదా తైయోమేతోక్షం .0.5 గ్రా లీటర్ నీటికి కలిపి తెల్ల



పూత దశలో పిచికారి చేయాలి లేదా సోలో మాన్ 0.5 ఎం.ఎల్ 1 లీటర్ నీటికి కలిపి నల్లపూత దశలో అంటే పిందెలు ఎదిగే దశలో పిచికారి చేయాలి. 4. మసి తెగులుఆకులు, పూత, పిందెలు, కాయల మీద రసం పీల్చే తేనే మంచు పురుగు, పిండి నల్లి, తామర పురుగులు ఆశించినప్పుడు అవి విసర్జించిన తేనె లాంటి జిగురు పదార్థం పై శిలీంద్రాలు పెరిగి నల్లని మసి తెగులు వస్తుంది. కాయలు పెరిగే దశలో వచ్చే అకాల వర్షాల వలన ఆకుల పైనున్న మసి తెగులు వర్షపు నీటి ద్వారా కాయలకు సోకి మసి మంగుగా మారుతుంది. తెగులు సోకిన కాయలపై నల్లని మచ్చలు ఏర్పడి అవి అమ్మకానికి పనికి రాకుండా పోతాయి. నివారణజిఆకులపై మసి తెగులు ఉన్నచో 100 లీ. నీటికి 2 కిలోల టార్చ్ గంజి పొడి కలిపి పిచికారి చేయాలిచెట్టు పూమొగ్గ దశలో ఇమిడ క్లోప్రేడ్ 0. ఫై మీ లీ లేదా ఎసిఫేట్ 1 గ్రా మరియు శిలీంద్ర నాశనులు అయిన సాఫ్ 3 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలిపూత దశలో తయోమితాక్షం 500 లీటర్ల నీటికి 250 గ్రా మరియు హెక్సా కేన్ జోల్ వన్ లీటర్ చొప్పున కలిపి పిచికారి చేయాలి. బూడిద తెగులు (పౌడర్ మిల్ డ్యూ) చల్లని రాత్రులు, వేడి పగటి వాతావరణం లో పూత, పిందె పై తెల్లని పొడి లాంటి బూజు ఏర్పడుతుంది. ఈ శిలీంద్రము ఆశించుట వలన పూలు పిందెలు రాలుతాయి. నివారణజినీటిలో కరిగే గంధకం (సల్ఫర్) 3 గ్రామ్ లేదా హెక్సాల్ 2 ఎమ్ ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. కొమ్మల కత్తిరింపులు సమగ్ర ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, చీడపీడల యాజమాన్యం సిఫారసుల మేరకు సకాలంలో పాటించిన అధిక, నాణ్యమైన దిగుబడి పొందవచ్చు. పిందె రాలటంపిందె రాలడం తగ్గించడానికి 10 లీటర్ల నీటికి 2 ఎమ్ ఎల్ ప్లానోఫిక్స్ కలిపి పూరెమ్మలు మొత్తం తడిసేలా పిచికారి చేసుకోవాలి లేదా 2,4-డి . 10 పిపిఎం(1 గ్రా 2,4 డి పొడిని 100 లి. నీటిలో కలిపి) ద్రావణాన్ని పిచికారి చేయాలని రైతులకు సూచించారు.



## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని అసెంబ్లీ ఛాంబర్లలో కలిసి మాదిగ మరియు ఉప కులాలపై చర్చించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ

### రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఆధ్యక్షుడితోపాటు పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ మాదిగ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 :

శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని అసెంబ్లీ చాంబర్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యతో కలిసి రాష్ట్రంలోని మాదిగ మాదిగ ఉపకులాల సమస్యలపై చర్చించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అసైన్మెంట్ భూములపై నివేదిక సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూరెల్ల రమేష్ మాదిగ,యువ కవి బైరపాక స్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జమునయ్య, ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మేడి రమణ, నిజాంబాద్ రాష్ట్ర నాయకులు సుధాకర్, కాసగాళ్ల మహేందర్, కూరెళ్ళ మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మొటకొండుర్ మహాలక్ష్మీ గార్డెన్లో బుగ్గ శ్రీనివాస్ కుమార్తె వివాహనికి హాజరైన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 :యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం మండల కేంద్రంలోని మహలక్ష్మి గార్డెన్లో బుగ్గ శ్రీనివాస్ కుమార్తె స్వప్న- రాహుల్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి .



## ఇటివల మృతిచెందిన జోగు ముత్తయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించిన కూరెళ్ళ ఎస్సీ కాలనీ యువకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో ఇటీవలే మరణించిన జోగు ముత్తయ్య కుటుంబానికీ ఎస్సీ కాలనీ యువకుల ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల మత్స్యగిరి, ఉప్పల నర్సింహ, కురెళ్ళ నాగేష్, కురెళ్ళ రవి , కురెళ్ళ మత్స్యగిరి, కొమ్ము గణేష్,కె రాము,ఎన్ రామ్ బాబు,యు సాయి, కె మత్స్యగిరి,యు క్రాంతి,ఆర్ ఉపేందర్,వై శంకర్,జి శివాజీ,యు నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడు జోగు ముత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి 5000/-ల రూ,, ల ఆర్థిక సహాయం చేసిన తాజా మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జోగు ముత్తయ్య కుటుంబాన్ని పరామర్శిస్తూ వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ మాదిగ ,జిల్లా నాయకుడు ఉప్పల నరసింహ, రైతు విభాగం మండల అధ్యక్షుడు పుట్ట నర్సిరెడ్డి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్, మండల నాయకులు మోతే యాదగిరి రెడ్డి, భాష బోయిన యాదమల్లయ్య, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము సురేష్, నాయకులు ఉప్పల మచ్చ గిరి,నార్కట్పల్లి ఐలయ్య, మారుపాక మల్లేశం, వేట ప్రభాకర్ రెడ్డి, జోగు నరసయ్య, ఉప్పల విశ్వనాథం , రాంపాక ఉపేందర్, నార్కట్పల్లి యాదయ్య, గడ్డం బిక్షం ,గడ్డం పోశయ్య ,కూరెళ్ల కిష్టమ్మ, గడ్డం నరసమ్మ ,కూరెళ్ల పద్మ ,ఉప్పల రేణుక ,తదితరులు పాల్గొన్నారు.





## చిన్న కొండూరు రోడ్డు నుండి హై స్కూల్ వరకు 21 పిట్ల రోడ్డు ను యదావిధిగా ఏర్పాటు చేయాలిని అఖిలపక్షం తీర్మానించడం జరిగింది

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 24చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని దొరవారి ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన పాత ఊరు భూ నిర్వాసితుల సమావేశం వరగంటి రాజేందర్ గౌడ్ అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది. చిన్న కొండూరు రోడ్డు నుండి ఉన్న 21 పిట్ల రోడ్ ను యదావిధిగా ఏర్పాటు చేసి రామాలయం గుడి నుండి హైస్కూల్ వరకు ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. పాత ఊరు లో ఎవరు కూడా ఆర్ధికంగా లేరు వాళ్ళకి ఉన్నది ఇల్లు ఒకటే దానిని కూడా పోగొట్టుకొని వాళ్ళు రోడ్ న పడే విధంగా ఉన్నది. ధాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి అన్యాయం కాకుండా రోడ్ ఏర్పాటు చేసి అందరికీ ఉపయోగపడే విధంగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, స్థానిక కౌన్సిలర్ పోలోజు శ్రీదర్ బాబు, కౌన్సిలర్ లు దండ హిమబిందు అరుణ్ కుమార్, బోడిగే అరుణ బాలకృష్ణ గౌడ్, భూ నిర్వాసితులు బొబ్బిళ్ళ శ్రీరాములు, ఎండీ కయ్యుమ్, వరగంటి మహేందర్ గౌడ్, గడ్డం రఘుపతి, రాజపేట అశోక్ గౌడ్, చింతల తిరుమల్ రెడ్డి, రాజపేట రాజు గౌడ్, మామిడి శివ కుమార్, ఎరుకల నరేష్ గౌడ్, వరగంటి గణేష్ గౌడ్, డాకోజి గోపి తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో కుర్చీలు అందించిన రోటరీ క్లబ్ అధ్యక్షుడు పడమటి జగన్మోహన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో... భువనగిరి పట్టణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో 10కుర్చీలు,తాతనగర్ అంగన్వాడీ కేంద్రంలో 20 కుర్చీలు పడమటి జగన్మోహన్ రెడ్డి కుమారుడు పడమటి శివ చరణ్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి బహుకరించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, కోశాధికారి నేమూరి అశోక్ కుమార్, మాజీ అధ్యక్షులు మంచికంటి వెంకటేశం, సభ్యులు దేవేందర్ చారి, గౌలికర్ కిషన్జీ, భోగ హరికృష్ణ, తాటిపల్లి రవీందర్, వేణు మాధవ్, ఏనుగు మల్లారెడ్డి, మధు, అంగన్వాడీ టీచర్లు నవత, బాలమణి, అరుణ తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ నుంచి ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నందుకు అంగన్వాడీ టీచర్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాబోయే కాలంలో మాకు సహాయ సహకారాలు అందించాలని కోరినారు.

## జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి "జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెడంగే"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 :యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలను ఫిబ్రవరి నెల 28వ తేదీ నుంచి మార్చి 16వ తేదీ వరకు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ హనుమంత్ కే జెడంగే తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహనకు 30 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 12,559 మంది ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్ధిని విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్నట్లు కలెక్టర్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.




## ఎస్ టి ఓ భూమయ్యకు బహుకరణ

రంగారెడ్డి :శంకర్పల్లి :ఫిబ్రవరి 23 :(వార్త మిర్రర్ న్యూస్ )టిఆర్టిఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ కొమ్ముల లోకేశ్వర్ ఎస్ టి ఓ భూమయ్యకు టిఆర్టిఎఫ్ 2024 క్యాలెండర్ ని బహుకరించారు ఈ సందర్భంగా ఎస్టీఓ భూమయ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు మంచి విద్యను అందుకోవాలని స్టేట్ కౌన్సిలర్ కే బిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు



## ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించండి - ఎఫ్ టి ఎస్

నల్లగొండ వార్తా మిర్రర్:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయా ల్లో పనిచేస్తున్న టెక్నికల్ స్టాఫ్ మరియు జిల్లా కోఆర్డినేటర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పౌర సంబంధాలు హర్కర్ వేణుగోపాల్ రావు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి సీతక్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ, ధరణి కమిటీ మెంబర్ కోదండ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు జిల్లా కలెక్టర్లకు మరియు ఎమ్మెల్యేలకు ఎమ్మార్వోలకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఎఫ్.టి. ఎస్ లు కోఆర్డినేటర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తహశీల్దార్ కార్యాలయాలలో రికార్డ్స్, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు చేయుటకై 713 మంది ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్.టి. ఎస్) మరియు జిల్లా కోఆర్డినేటర్లు లను, టెండర్ ద్వారా ఈ సెంట్రిక్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా నియమించడం జరిగిందని నియామక సమయం లో ప్రతి 6 నెలలకు ఒకసారి ఇంక్రిమెంట్ ఉంటుందని తెలిపారు.కానీ ఇంక్రిమెంట్ లేకపోగా ఏ ఒక్క నెలలో కూడా సక్రమముగా మాకు జీతాలు చెల్లించిన దాఖలాలు లేవని వాపోయారు. గత మార్చి 2023 నుండి 2024 ఫిబ్రవరి నెల వరకు వేతనాలు పెండింగ్ పెట్టారు. జీత భత్యాలు కోసం గత ప్రభుత్వం ముఖ్య మంత్రి కి, సిఎస్ కి, సిసిఎల్ఏ నవీన్ మిట్టల్ కి మా సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చిన న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుతం జీవో 63 పిఆర్సి-2020 ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్లకు ఇచ్చే వేతనం అమలు పరచాలని, ధరణి కంప్యూటర్ ఆపరేటర్లుగా మహిళలు కూడ విధులు నిర్వహిస్తున్న కారణముగా వారికి వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జీతాలను థర్డ్ పార్టీ ఏజెన్సీ రద్దు చేసి డిడి ఓ ద్వారా గాని, కలెక్టర్ ద్వారా గాని జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో మేము పలుమార్లు అధికారుల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి వారికి మా జీతాలు సమస్యలు రిప్రజెంటేషన్ చేసిన కూడా మాకు ఎటువంటి న్యాయం జరగలేదని కొన్ని సార్లు సెక్రటేరియట్ లోపటికి వెళ్లడానికి అనుమతి కూడా ఇవ్వలేదని కానీ ప్రజాపాలన ప్రభుత్వంలో మాకు స్వేచ్ఛగా సెక్రటేరియట్లో వెళ్లడం జరిగింది మమ్మల్ని మా సమస్యలను ప్రత్యేకంగా సిఎం దృష్టికి తీసుకెళ్లారు. మాకు న్యాయం జరుగుతుందని ఈ ప్రభుత్వం పై మాకు పూర్తి నమ్మకం ఉన్నదని ఆశాభావం వ్యక్తం చేశారు



## కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపి నే

## దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు: కరుణ గోపాల్

వార్తా మిర్రర్, మల్కాజ్‌గిరి :రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి నేషనల్ ఇన్చార్జ్ ఉమెన్స్ పాలిటిక్స్ అండ్ రీసెర్చ్ కరుణ గోపాల్ పేర్కొన్నారు. శనివారం మల్కాజ్గిరి ఓల్డ్ నేరేడు మెట్టు లోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రజా సంక్షేమ పనులు చేపట్టారని పేర్కొన్నారు.దేశంలో నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై అన్ని ప్రాంతాలలో మహిళలు, యువత బిజెపిలో చేరుతున్నట్లు కరుణ గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కరుణ గోపాల్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి, నేరేడ్మెట్ ప్రాంతానికి చెందిన దాదాపు 150 మంది మహిళలు, యువకులు బిజెపి పార్టీలో చేరారు. తెలంగాణలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మళ్లీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పగ్గాలు చేపడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కుప్పు స్వామి, లయన్ విజయ్ కుమార్, లయన్ రాజా రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గా జక్కలి రాజు యాదవ్

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 24, వార్త మిర్రర్ :



ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జక్కలి రాజు యాదవ్ ను ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు....ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి బాధ్యతలకు కట్టుబడి ఉంటానని... రాష్ట్రంలో దేశంలో బిజెపి పాలన కోసం ప్రతినిత్యం పోరాడుతానని మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం చేస్తానని పేర్కొన్నారు.. మరోసారి దేశ ప్రధానమంత్రి మోడీ కావడం ఖాయమన్నారు..నా ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర సభ్యులు దొనూరి వీరారెడ్డి,సాగర్ల లింగయ్య,జిల్లా అధ్యక్షుడు పాశం బాస్కర్,జిల్లా నాయకులు సురపల్లి శివాజీ, బచ్చనగోని దేవేందర్, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు..



## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## బీ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లాలో ఈనెల 28 నుండి వచ్చే మార్చి 16వ తేదీ వరకు నిర్వహించబడే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు 30 పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి రెండవ సంవత్సరం కలిపి 12.559 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరవుతారని తెలిపారు



## పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబానికి చేయూత

మందమర్రి ఫిబ్రవరి 24: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణానికి చెందిన అన్వేష్ సూర్య తన పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబానికి చేయుతనందించి మానవత్వం చాటుకున్నాడు. పట్టణానికి చెందిన తడబాయిన అనసూర్య నిరుపేద కుటుంబానికి అన్వేష్ ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ, అనసూర్య కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పేద ప్రజలకు సేవ చేయడానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ ముందుంటుందని, గతంలో కరోనా సమయంలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందించమని, కరోనాతో మృతి చెందిన వారికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా సొసైటీ ఆధ్వర్యంలో ఏదో రూపకంగా సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్,నదిపట రాజు, ఎండి జావిద్ పాషా లు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు బాగా చదువుకొని పైకి రావాలి



మిర్యాలగూడ, ఫిబ్రవరి 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని యాదగార్పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో సీడీపీఓ ఆర్.మమత అధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో ప్రోగ్రంను నిర్వహించారు. కార్యక్రమంలో మమత మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదువుకుని పైకి రావాలని, చదువు ఒక ఆయుధంగా ఉండాలని, ఎలాంటి ప్రభావాలకు లోను గాకుండా గట్టిగా చదువులో రాణించాలని, చదువుకోవడం వల్ల సమాజంలో మంచి మర్యాద గౌరవం దక్కుతుందన్నారు. ఏదైనా ఆపద వచ్చినప్పుడు 100 కు ఫోన్ చేయాలని , 1098 చైల్డ్ లైన్ ,181 ఉమెన్ హెల్ప్ లైన్ ఫోన్స్ గురించి తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి.జ్యోతి, పాఠశాల టీచర్ ఇందిరా, అంగన్వాడీ టీచర్స్‌భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, సత్యలక్ష్మి, నాగూర్బీ, పిల్లలు పాల్గొన్నారు



# నిండు జీవితానికి రెండు చుక్కలు

### -చిన్నారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదు. అధికారులను ఆదేశించిన

### -అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి24

సిద్దిపేట లో కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో శనివారం పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం పైన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మార్చి 3,4,5 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని మార్చి 3 తేదీన బూత్ యాక్టివిటీ,4,5 తేదీన హౌస్ టు హౌస్ ఆక్టివిటీ నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలోని 2,96,352 గృహాలను సందర్శించి, 82,075 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందించాలని ఆదేశించారు. దీనికిగాను 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో, 194 ఉప కేంద్రాల పరిధిలో 717 బూతులను ఏర్పాటు చేయడమైందని అదేవిధంగా 306 హై రిస్క్ ప్రాంతాలుగా గుర్తించిన వాటిపైన ప్రత్యేక శ్రద్ధ వహించి 100% పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు .%ఎఅస్త్రష్ట తీఅంఎ% ప్రాంతాలను కవర్ చేయడానికి 37 మొబైల్ టీములను ఏర్పాటు చేయడమైనది తెలిపారు. అదే విధంగా బస్టాండ్లలో ,మార్కెట్లలో 20 ట్రాన్సిట్ బూతులను ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న పిల్లలను ఇమ్యూనైజ్ చేయడానికి చర్యలు గైకొన్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమం నిర్వహణ కొరకు 122 సూపర్వైజర్లను 2977 వాక్సినేటర్లను నియమించడమైనదని తెలిపారు.అదేవిధంగా విద్యుత్ శాఖ వారు ఈనెల 28వ తేదీ నుండి వచ్చేనెల 5వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పవర్ కటింగ్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ వారు బస్టాండ్ లో పల్స్ పోలియో కార్యక్రమం పైన అనౌన్స్మెంట్ ప్రతి పది నిమిషాలకు ఒకసారి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఎక్కడైతే పోలియో బూతులు ఉంటాయో ఆదివారం తెరిచే ఉంచి వైద్య ఆరోగ్యశాఖ వారికి సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ మూడో తేదీ ఆదివారం అన్ని అంగన్వాడీలు కేంద్రాలు, పాఠశాలలు తెరిచే ఉంటాయని ప్రజలందరూ ఆదివారం రోజు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకి పోలియో చుక్కలు వేయించి పోలియో నివారణలో భాగస్వామ్యులు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ రాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజిని, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో లు డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ ప్రభాకర్ ,డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ,డిడబ్ల్యుఓ సవిత్రి, మున్సిపాలిటీల కమిషనర్లు , విద్యుత్ శాఖ, రవాణా శాఖ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రక్షణ చర్యల పట్ల సింగరేణి అలసత్వం

## ఎస్సిఈయు(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి



మందమర్రి ఫిబ్రవరి 24: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి యాజమాన్యం నిర్వహించాల్సిన రక్షణ సమావేశాలను సరిగ్గా నిర్వహించకపోవడం,నిర్వహించే సమావేశాలకు కార్మికులు తరపున హాజరైయ్యే ప్రతినిధులు రక్షణ వైఫల్యాలపై యాజమాన్యాన్ని ప్రశ్నించకపోవడం వల్ల రక్షణ చర్యల పట్ల సింగరేణి యాజమాన్యం అలసత్వం వహిస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ,గెలి చిన సంఘాలను రక్షణ సమావేశాల్లో పెట్టుకోవడం వల్ల యాజమాన్యాన్ని వారు ప్రశ్నించకుండా,కేవలం తమ పైరవీలను మాత్రమే చూసుకునే అవకాశం ఉన్నదని,సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలకు ఇంకా గుర్తింపు పత్రం యాజమాన్యం ఇవ్వనందున రక్షణ కమిటీ సమావేశాలకు అన్ని యూనియన్లు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కొన్ని గనులలో ప్రమాదాలు జరుగుతున్న యాజమాన్యం బయటకు రానివ్వకుండా ప్రయత్నం చేస్తున్నదని, ఇటీవల వర్క్ షాప్ లో కార్మికునికి సమ్మక్క జాతర పనులలో నాయకులు, అధికారుల ముందు ప్రమాదం జరిగితే,ప్రమాదం పై ఎవరు మాట్లాడకుండా,ఆ ప్రమాదాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఏరియాలో ఖర్చు తగ్గించుకోవాలని చెబుతున్న యాజమాన్యం వివిధ గనుల నుండి వివిధ డిసిగ్నేషన్ కార్మికులను ముసివేయబోతున్న గనికి డిప్యూటేషన్ పై పంపడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా గెలిచిన సంఘాలు పైరవీలకు స్వస్తి పలికి, కార్మిక హక్కులకై యాజమాన్యంపై పోరాడుతూ, కార్మిక వర్గానికి అండగా ఉండాలని సూచించారు.



## మున్సిపల్ ఇంటిపన్ను వసూలుకు 5 బృందాలు

## మునిసిపల్ కమీషనర్ యూసుఫ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఇంటిపన్ను వసూళ్ల కోసం ప్రత్యేకంగా ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్టు స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్, వ్యాపార భవనాలపై ఉన్న ప్రస్తుత, గత బకాయిలు కలిపి మొత్తం నేటి వరకు రూ25.49కోట్ల రూపాయలు కాగా రూ5.50కోట్లు వసూలు చేశామని బకాయి రూ.19.98కోట్ల రూపాయలు ఉన్నాయని ఆయన తెలిపారు. గృహేతర, గృహాల, మీశ్రమ భవనాల పన్నులు 22.05 కోట్ల రూపాయలు ఉండగా ఇప్పటివరకు రూ.5.24కోట్ల రూపాయలు వసూలు చేశామని ఆయన అన్నారు.అదేవిధంగా కెంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు 68.02లక్షలు బకాయి ఉండగా రూ 30.76లక్షలు చెల్లించారని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు రూ.27.08లక్షలు బకాయిలో 1.89లక్షలు చెల్లించారని తెలిపారు. ఎన్ఎస్పీ క్యాంపు క్వార్టర్స్, ఈఈ, ఎస్ఈ కార్యాలయాలు రూ.40,57,673లు, హనుమాన్ పేట్లో దుకాణ సముదాయం రూ89,31,303లు, మిర్యాలగూడ ఫంక్షన్ హాల్ రూ.9,76,164లు భారీ బకాయిలున్నారని చెల్లించాలని డిమాండ్ నోటీసు పంపామని, చెల్లించకుంటే చట్టపర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి ఉన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 24( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఆకట్టుకున్నాయి. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా రాజకీయ నాయకులుగా ప్రజాప్రతినిధులుగా విధులు నిర్వహించారు. హెడ్ మాస్టర్ ఎం . అశ్విత, విద్యా శాఖ మంత్రి ఎం . మేఘన, కలెక్టర్ ఎం . దీక్షిత, జడ్పీ ఛైర్పర్సన్ డి . ప్రణవి, ఎంపీ జె . షారోన్, ఎమ్మెల్యే ఎస్. అభిలాష్, ఎమ్మెల్సీ చి. నవ్య, డిఇఓ ఎం .అక్షయ, ఎంపీపీ బి. మానస, ఎంఎన్ఓ సిహెచ్ .సోనిక, సర్పంచ్ బి . మానస లు అధికారులుగా పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నిత్య

## అన్నదాన ట్రస్ట్ చతుర్ధ వార్షికోత్సవనికి హాజరైన

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు -ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నిత్య అన్నదాన ట్రస్ట్ చతుర్ధ వార్షికోత్సవానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి అనంతరం ఆశ్రమ నిర్వాహకులు శంకరనంద స్వామి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రాత్రిపల్లి యాదయ్య, రాచకొండ రమేష్ బాబు, పెద్ద గోని వెంకటేష్ గౌడ్,పాక సతీష్, మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్, కొండ రవి స్వామి, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల షెడ్యూలు విడుదల కేంద్రాల ఏర్పాటు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 24.

పదో తరగతి మార్చి 2024 పరీక్షలకు సంబందించిన షెడ్యూలు విడుదలైనట్లు జిల్లా విద్యాధికారి తేలిపారు. పరీక్షలు వచ్చే నెల అనగా మార్చి 18 నుంచి ప్రారంభమై మార్చి 30వ తేదీన ముగియనున్నాయి. కోరుట్ల మండలంలో తొమ్మిది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వీటికి సంబంధించిన చీఫ్ సూపరిడెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు, అడిషనల్ డిపార్ట్మెంటల్ అధికారులు, వెహికల్ ఇన్చార్జిలు మరియు కస్టోడియన్లు నియమించినట్లు మండల విద్యాధికారి గంగుల నరేష%శీ% వెళ్ళడించారు.



## ఒకే వేదిక పై 300 మంది గంటపాటు ఎలక్ట్రానిక్

## కీబోర్డు వాయించి ఏసియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 24.... ఒకే వేదిక పై 300 మంది విద్యార్థులు గంటపాటు ఎలక్ట్రానిక్ కీబోర్డు వాయించి పాటలు పాడటంతో ఏసియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకున్నారు. యషువా బెత్ హల్లెల్ మినిస్ట్రీస్ ఏపీ.విజయవాడ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ ఫీట్ సికింద్రాబాద్ సెయింట్ థామస్ చర్చ్ వేదిక అయ్యింది. ఈ ఫీట్ ను ప్రత్యక్షంగా చూసిన ఏసియా బుక్ ఆఫ్ రికార్డు వారు వారికి చోటు కల్పిస్తున్నట్లు పేర్కొంటూ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టీన్ దండింగి మాట్లాడుతూ నేడు పిల్లలు వీడియోగేమ్స్, సెల్ఫోన్ల బారిన పడకుండా ఉండేందుకు తమ ప్రయత్నంగా ఉచితంగా ఆన్ లైన్ మ్యూజిక్ లో శిక్షణనిస్తూ పాటలు నేర్పుతున్నామని చెప్పారు. తాము స్థాపించిన శిక్షణ స్కూల్లో 4000 వేల మందికి పైగా శిక్షణ నిచ్చినట్లు చెప్పారు. న్యాయ నిర్ణేత డా. వసుధ అశోక్ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ హెప్సీబా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో షైనీ, శ్రీకాంత్ దేవ్. ఎజ్రా శాస్త్రి, దుష్యంత్. జాన్ విలియమ్స్. డెబోరా, కళ్యాణి, సునిల్తో పాటు చిన్నారుల తల్లి. తండ్రులు పాల్గొన్నారు.



## కోరుట్ల లో ఘనంగా గురు సంత్ రవిదాస్ 647వ జయంతి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 24.

మోచి కులస్థుల ఆరాధ్య దైవం గురు సంత్? రవిదాస్? 647వ జయంతి వేడుకలను కోరుట్లలో మోచి సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. గురు సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోచి సంఘం అధ్యక్షులు రాచర్ల నారాయణ మాట్లాడుతూ గురు సంత్ రవిదాస్ ఆధ్యాత్మిక మార్గంలో అందరూ ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ్లేపు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షుడు రాచర్ల రాయబోస్, కోశాధికారి కొండ్లేపు సాయికృష్ణ, సహాయ కార్యదర్శి ఓటారికారి రమేష్, సభ్యులు రాచర్ల శ్రీనివాస్, ఓటారికారి నవీన్, బైరి రవిధాస్, బైరీ మనోజ్, ఓటారికారి నాగభూషణం, ఓటారికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడవసారీ నియమితులైన రవి నాయక్ నేనావత్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 24.. బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవి నాయక్ నేనావత్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ఉమాశంకర్ ద్వారా ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్,బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పత్రిక ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు.మూడవసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులవ్వడానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి,జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వి ఎస్ఎస్ ప్రభాకర్,జిల్లా పార్టీ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ రాబోయేరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజనుల పక్షాన హక్కుల సాధనకోసం పెద్ద ఎత్తున పోరాడతానని అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి దేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ని గెలిపించడానికి గిరిజనులందరినీ ఏకం చేస్తానని తెలియచేసారు.



## శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం లో మహా జ్యోతిర్లింగాల, మహాపడిపూజ



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 24( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నిత్య అన్నదాన ట్రస్ట్ చతుర్ద వార్షికోత్సవం సందర్భంగా 23 నుండి 24 వరకు శ్రీ దయానంద సేవా సమితి,నాంపల్లి వారి ఆధ్వర్యంలో 57వ శ్రీలక్ష్మి రామకోటి- శ్రీమద్ భగవద్గీత జ్ఞాన యజ్ఞం , హెూమములు నిర్వహించారు. శివ స్వాములచే మహా జ్యోతిర్లింగాల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ దయానందగిరి స్వామీజీ, శ్రీ శ్రీ శంకరనంద స్వామీజీ, శ్రీశ్రీశ్రీ నిత్యానంద భారతి స్వామీజీ, శ్రీశ్రీశ్రీ నిర్మాలనంద మాతాజీ, శ్రీశ్రీశ్రీ జయదేవునంద స్వామీజీ, శ్రీశ్రీశ్రీ రాధానంద మాతాజీ, శ్రీశ్రీశ్రీ స్వామి సిద్ధియోగ హిమాలయ స్వామి, పూజ శ్రీ శంకర్ స్వామీజీ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల శివ స్వాములు, వివిధ ప్రాంతాల గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## శ్రీనివాస నగర్ కాలనీలో 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 24:డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ గ్రౌండ్ నుంచి హై టెన్షన్ రోడ్డు కు వెళ్లే మార్గంలో రూ 40 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు ఉప్పల్ నియోజకవర్గంలో పెద్దపీటవేశామన్నారు. ముఖ్యంగా రోడ్లు,వీధి దీపాలు,డ్రైనేజీ నిర్వహణలో ఎలాంటి జాప్యం లేకుండా చూస్తామన్నారు.సమస్య తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కొత్త రామారావు,కాసం మహిపాల్ రెడ్డి,మణమ్మ,బేతాళ బాలరాజ్, రహీం,ఏఈఈ కీర్తి,శిరీష రెడ్డి,మురళీ పంతులు, స్వామి,గిరి,కుమారస్వామి,కాలనీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగు, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్ది నాగరాజు,కాలనీ సభ్యులు సాంబయ్య,ఎం మోహన్,పి.ఉపేందర్ చారి, ఆనందం,పాండు,సద్గురు చారి,డి.దశరథ్,బిపి శర్మ,ఎమ్ఎన్ చారి,వి.ఎస్.సి బోస్,శ్రీనివాస్ నగర్ కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీపూర్ లో ఘనంగా ముక్తేశ్వర స్వామి కల్యాణ వేడుక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 24గొల్లపెల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శనివారం రోజున స్థానిక ముక్తేశవర స్వామి దేవస్థానంలో వేదపండితులు శ్రీ బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచారి ఆధ్వర్యంలో కళ్యాణము జరిగింది. స్థానిక ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయకమిటి అధ్యక్షులు దావు కొండయ్య, ఉపాధ్యక్షులు బలిజపెల్లి గంగారెడ్డి, సభ్యులు త్రిప్పర్తి లక్ష్మీపతి, కొత్తపెల్లి కిషన్, మ్యాడవరపు నాగభూషన్, ఎనగందుల కుమార్, దావు తిరుపతి, మందపెల్లి లక్ష్మణ్, మానాల మహేందర్, ఆకుల కొమురెల్లి గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఆర్యవైశ్య ఎన్నికలలో త్రిముఖ పోటీ





కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 24: కోరుట్లలోని వాసవి కళ్యాణ భవనం యందు తేదీ 25. 2 2024 ఆదివారం నాడు జరిగే పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసినదే ఎన్నికల షెడ్యూలు వెలువడిన తేదీ నుండి నేటి వరకు భీకరమైన యుద్ధ వాతావరణం కలిగినదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కొంతమంది అభ్యర్థులు ఉపసంహరించుకుంటే మరికొందరు యుద్ధంలోకి అడుగుపెట్టారు. యువకులను ప్రోత్సహించే వారు కొందరైతే గతంలో చేసిన అభివృద్ధి గురించి ఆలోచించడం మరికొందరు దీనికి భిన్నంగా కొత్తదనం కావాలనీ కోరుకునేవారు మరికొందరు వాట్సాప్ గ్రూపులను కొత్తగా క్రియేట్ చేయడం మరియు కీలకమైన మార్పులు తెచ్చినప్పటికీ ఎవరి మనోభావాలకు భంగం కలగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని అభ్యర్థుల అభిప్రాయం. గతాన్ని ఆలోచిస్తారా? భవిష్యత్తుకు బాటలు వేస్తారా? నూతన నిర్మాణానికి పునాదినీ వేస్తారా? ఓటర్ అభ్యర్థుల హృదయాలలో చెరగని ముద్రగా మారింది. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తమ ఓటు హక్కును వినియోగించుకునే విధానంలో కీలకపాత్రను పోషిస్తూ నూతన అధ్యక్షునికి స్వాగతంతో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాలనీ వైశ్య సంఘ సభ్యులు కోరుతున్నారు.



## రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఫౌండేషన్ రాష్ట్ర యువత కమిటీ అధ్యక్షుడు శివ నేత ఆధ్వర్యంలో

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతి నిధి. రెఢీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వనస్థలిపురం డివిజన్ లోని రేడియో కాలనీ పార్క్ కళావేదిక వద్ద రెడీ టు సర్వ్ ఫౌండేషన్ తెలంగాణా రాష్ట్ర యువత కమిటీ అధ్యక్షులు శివ నేత మరియు రెఢీ టు సర్వ్ టీం రాష్ట్ర కోఆర్డినేటర్ రవి కుమార్ ఆధ్వర్యంలో ముత్తూట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో దాదాపు100 మందికి పైగా ఉచితంగా బిపి, షుగర్ , కిడ్నీ , గుండె, లివర్ వ్యాధులకు సబంధించిన రక్త పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహించి తదనంతరం రిపోర్టులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రేడియో కాలనీ అధ్యక్షులు కే వెంకటేష్ , ఆర్గనైజేషన్ ఫౌండర్ శంకర్ ,గంజి కృష్ణ ,అజయ్ , సముద్రాల నిఖిల్, శంకర్, తరుణ్, యశ్వాంత్ సాయి, రమేష్, మొదలగువారు పాల్గొన్నారు.



## బీసీ కుల గణనకు అసెంబ్లీ అమోదం తెల్పిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వనికి ధన్యవాదాలు తెల్పిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 :బీసీల కుల గణనకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శనివారం రోజు కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని యాదగిరిగుట్టలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ....రాష్ట్రంలో బీసీ కుల గణనపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ బడుగు బలహీన వర్గాల బలోపేతమే లక్ష్యంగా నేడు అసెంబ్లీలో బీసీల కుల గణన అంశాన్ని ప్రవేశ పెట్టిన ఆమోదించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ సమాజం మొత్తం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి,బీసీల హక్కుల కోసం కృషి చేస్తున్న బిసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యాదగిరి గుట్ట టౌన్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండు నరసింహ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్ నియోజక వర్గం అధ్యక్షుడుపేరపు రాములు తుర్కపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ నాయకులు అంకనపల్లి వెంకటరత్నం చారి గుజ్జ బలరాం నేత బొజ్జ సాంబేష్ పర్వతాలు రాజు రవి తదితరులు పాల్గొన్నారు.



## వనమాల చైత్ర మొదటి పుట్టిన రోజు వేడుకలలో నేనవత్ బాలు నాయక్

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 24 చింతపల్లి సాయి సుమంగళి గార్డెన్ లో జరిగిన ఈనాడు దినపత్రిక జర్నలిస్ట్ వనమాల వెంకటేష్-మాధవి గార్ల కుతురు చైత్ర మొదటి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలోఎం పి పి కొందూరు భవాని పవన్ కుమార్,సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు:ముచ్చర్ల యాదగిరి,దొంతం సంజీవ రెడ్డి, వెంకటయ్య గౌడ్,హరి నాయక్,సలీమ్,లింగంపల్లి వెంకటయ్య,దాసరి శ్రీనివాస్ యాదవ్, కాయితి జితేందర్ రెడ్డి, కసారపు శ్రీను,కొండల్,వసంత్,నర్సింహ,జంగిటి నర్సింహ, నర్సింప ెరెడ్డి, వసంత్ ,జంజీర్,అంగిరేకుల గోవర్ధన్,జగదీష్,జంగయ్య,రవి నాయక్,రమేష్,శివర్ల శంకర్ యాదవ్,ఈడమోని శ్రీనివాస్ యాదవ్, దాసరి మారయ్య,కొరివి యాదగిరి,మర్రు మీనా రావు,కల్లు శ్రీను, పసునూరు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం

### దత్తాయపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంబించిన

### తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను శనివారం రోజు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలనీ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆలేరు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ప్రజా సేవే ధ్యేయంగా ప్రజలకు నాయకుడుగా కాకుండా ఒక సేవకుడిగా నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం, ఓబిసి సెల్ జిల్లా కో ఆర్డి నేటర్ దెవరుప్పల ఐలయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీసం రాజయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవరుప్పల బాలయ్య,నాయకులు గ్రామస్థులు దానబోయిన మల్లేశం,జేరిపోతుల చంద్రయ్య,దానబోయిన కరుణాకర్, గుంటి గంగయ్య, గుంటి రాజు యాదవ్,దాన బోయిన పోచయ్య,గుండా అశోక్,ఎల్లయ్య ,వెంకటయ్య, కృష్ణ, నాగరాజు,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రమాద ఘటన.. ప్రభుత్వం కీలక నిర్ణయం



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 :తెలంగాణ రాష్ట్రం కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 'విఐపిల డ్రైవర్లకు త్వరలోనే ఫిట్నెస్ పరీక్షలు నిర్వహిస్తాం. సుమోటోగా ఈ కార్యక్రమం చేపడుతున్నాం. అనుభవం లేని డ్రైవర్ల వల్ల విఐపిలు ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఎఎస్, ఐపీఎస్ ల డ్రైవర్లకు టెస్టులు పెడతాం. ప్రతిభ లేని డ్రైవర్లను విధుల్లో పెట్టుకోవద్దు' అని మంత్రి పొన్నం సూచించారు.



## మేడారం, ఫిబ్రవరి.24, శనివారం శ్రీ సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లా వన ప్రవేశం చేసిన వన దేవత

మేడారం, ఫిబ్రవరి 24, వార్త మిర్రర్ బుధవారం సారలమ్మ రాక తర్వాత మహాజాతర లాంఛనంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజు సమ్మక్కను గద్దెపైకి తీసుకురాగా.. శుక్రవారంనాడు అశేష భక్త జనం వన దేవతలకు మొక్కులు సమర్పించారు. భక్తులు పోటెత్తడంతో మేడారం జనజాతరను తలపించింది. భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి.. బంగారం తులా భారం,మొక్కులు సమర్పించారు ,శనివారం ఇద్దరు తల్లులు నేటి సాయంత్రమే వన ప్రవేశం చేసారు.కన్నెపల్లికి సారలమ్మ, చిలకలగుట్టకు సమక్కలు చేరుకోవడంతో జాతర ముగిసింది .జాతర నేపథ్యంలో.. భక్తిశ్రద్ధలతో వనదేవతలకు దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించారు, ఇవాళ సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను గద్దెలపై నుంచి ఆదివాసీ పూజారులు వారి వారి ఆలయాలకు తీసుకెళ్లారుసమ్మక్క ప్రతిరూపమైన కుంకుమభరిణెతో సాయంత్రం ప్రారంభమై సూర్యాస్తమయం తర్వాత పూజారులు రాత్రి 7.27 నిమిషాలకు వన ప్రవేశం చేయడంతో జాతర ముగిసింది.



## తహసీల్దారు కార్యాలయ ఆవరణలో కళ్యాణాలక్ష్మి చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 24 చింతపల్లి మండలంలో 8 గ్రామాలకు చెందిన 50 కళ్యాణాలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నదని తెలిపారు.కళ్యాణాలక్ష్మి క్రింద 100116 తో పాటు తులం బంగారం త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను విడతల వారిగా అన్నింటిని త్వరలో పూర్తి చేస్తారని తెలిపారు. మహాలక్ష్మి, ఉచిత బస్ ప్రారంభమైనది,త్వరలో 500 రూపాయలకు గ్యాస్, గృహాలక్ష్మి 200 యూనిట్ల వరకు ఫ్రీకరంటు ఫ్రీ ,ప్రారంభమౌతున్నదని తెలిపారు.ఈకార్యక్రమంలో చింతపల్లి ఎం పి పి కొందూరు భవాని పవన్ కుమార్, సదానందం, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, తహసిల్దార్ శంషొద్దీన్, డిప్యూటీ తహసిల్దార్, ఎం పి డి సుజాత,ఆర్ ఐ యాదయ్య,డి సి సి ఉపాధ్యక్షులు దొంతం సంజీవ రెడ్డి, ముచ్చర్ల యాదగిరి,కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి. శ్రీనివాస్ యాదవ్, వెంకటయ్య గౌడ్,హరి నాయక్,లింగంపల్లి వెంకటయ్య, కాసరపు శ్రీను ఎండి.సలీమ్,జహాంగీర్,శ్రీను,జంగయ్య,నర్సింహ్మ రెడ్డి,అంగిరేకుల గోవర్ధన్, పల్ల శ్రీనివాస్ రెడ్డి, జగదీష్,రవి,తీదేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్,ఇడమోని శ్రీనివాస్ యాదవ్, దాసరి మారయ్య,కొరివి యాదగిరి,మర్రు మీనా రావు,కల్లు శ్రీను,రాములు,గునమోని కొండల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 : ధరణిలో పెండింగ్?లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య



సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని సీఎం చెప్పారు. సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వం సాగునీట

## ి ప్రణాళికలతో ఎర్రటి ఎండల్లోనూ కాలువల్లో నీళ్లు పారేది

### కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

### యాసంగి ఆగమైంది.. మునుపటి రోజుల కోసం రైతుల ఎదురుచూపులు

### యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికాళేశ్వరం ప్రాజెక్టుతో యాసంగి కరువు తీర్చిన, కేసీఆర్ 9 ఏండ్లుగా పెరిగిన యాసంగి సాగు వరకు కెసిఆర్ ప్రభుత్వం సాగునీటి ప్రణాళికలతో ఎర్రటి ఎండల్లోనూ కాలువలో నీళ్లు పారేవి.ఇప్పుడు ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.కాలువల్లో చుక్క నీరు కనిపించడం లేదు.చెరువులు నిండలేదు దీంతో సాగునీటి కటకట ఏర్పడింది.అని అన్నారు బిఆర్ఎస్ నేత ఆర్, శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి రాజకీయ ఎజెండాతో రైతులను బలి చేసే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆరోపించారు.కాళేశ్వరం ద్వారా సాగునీరులు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా కనీస ప్రయత్నాలు చేయడం లేదని అన్నారు, కాళేశ్వరం తీర్చిన కరువు పెరిగిన సాగు కేసీఆర్ పకడ్బందీ ప్రణాళిక రైతులకు మేలు చేయాలని సంకల్పం యాసంగి కరువును తరిమేసిందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా యాసంగిలో సాగునీళ్ల కటకట మొదలైంది దీంతో ఈసారి యాసంగి సాగు రైతుల్లో గుబులు, రైతులను మళ్లీ యాసంగి భయం వేటాడుతున్నట్లు కనిపిస్తుందని అన్నారు ,కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై కక్షతో సాగునీళ్ల ఎత్తిపోయకపోవడంతో ఉత్తర తెలంగాణ జిల్లాలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు ,యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## సందే దేవసహాయం మృతి బాధాకరం

## దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి 24 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణానికి చెందిన సందే దేవసహాయం మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలో దేవసహాయం మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేవసహాయం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, పీఏ సిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, అరేకంటి రాములు,రమావత్ తులిసిరం,వాడిత్య బాలు,తదితరులు ఉన్నారు.



## కోదండపురం శ్రీ వెంకటేశ్వర్ల

## స్వామి దేవాలయ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి

పీ.ఏ.పల్లి ఫిబ్రవరి 24 వార్త మిర్రర్ :పి.ఏ.పల్లి మండలం కోదండపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ నూతనంగా వెన్నుకున్నారు దేవస్థానం కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి దేవాలయానికి తన వంతు సహాయ సహకారాలు చేస్తానని అన్నారు దేవాలయం కమిటీలో వైస్ చైర్మన్ పోశం రెడ్డి సైదిరెడ్డి కమిటీ నెంబర్స్ వెంకటరమణాచారి పోలే ఇంద్ర మహేందర్ ఇంద్రగంటి లక్ష్మయ్య నక్క బిక్షమయ్య బాల బోయిన వెంకటయ్య ఈ కమిటీని ఎన్నుకున్న గ్రామ పెద్దలు ఎన్నుకున్న గ్రామ పెద్దలు సహకరించడం అందరికీ హార్దిక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నేనావత్ మల్లేష్ నాయక్



దేవరకొండ ఫిబ్రవరి 24 వార్త మిర్రర్ ::బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా నూతన కమిటిని శనివారం నాడు ప్రకటించింది. ఈ కమిటీలో దేవరకొండ మండలం గిరిజనగర్ తండాకు చెందిన నేనావత్ మల్లేష్ నాయక్ రాష్ట్ర ఉప అధ్యక్షులుగా నియమితులైనారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ఈ నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి,గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్ కి, బిజెపి జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి కి గిరిజన మోర్చా జీఎస్ రవినాయక్ కి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుటిపల్లి రవికుమార్, కర్నాటి సురేష్ కి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చెనమోని రాములు కి జిల్లా ఉప అధ్యక్షులు అంకూరి నర్సింహ కి అసెంబ్లీ కన్వీనర్ ఏ.టి.కృష్ణ కి నాయకులకు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మారుమూల ప్రాంతమైన దేవరకొండ నుండి తనను గుర్తించడం తాను పార్టీకి చేసిన సేవ కారణంగానే ఇంత గొప్ప అవకాశం బిజెపి కల్పించిందని అన్నారు. ఆయన మీద నమ్మకంతోని పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో గిరిజన సమాజానికి న్యాయం చేస్తానని అన్నారు, అదేవిధంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గిరిజన జాతి అభివృద్ధి కోసం పాటుపడతామని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

## హైదరాబాద్ లో బీఆర్ఎస్ కు మరో షాక్ ... నగర డిప్యూటీ

## మేయర్ శ్రీలత శోభన్రెడ్డి దంపతులు బీఆర్ఎస్ కు గుడ్ బై



సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 24... గ్రేటర్ హైదరాబాద్ లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కు మరో బిగ్ షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. ఆమె భర్త శోభన్ రెడ్డి పార్టీ సభ్యత్వానికి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజినామా చేసినట్లు చెప్పారు. తార్నాక డివిజన్ కార్పోరేటర్ గా గెలిచిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షీ సమక్షంలో 25న కాంగ్రెస్ లో చేరుతున్నట్లు డిప్యూటీ మేయర్ కార్యాలయ సిబ్బంది. వెల్లడించారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ అదిష్టానంపై మోతె శోభన్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కూడ వారు కలిశారు. ఈ మేరకు తమ రాజీనామా లేఖను పార్టీ అధినేతకు పంపించారు. పార్టీలో ఉద్యమకారులకు మనుగడలేందటూ రాజినామా లేఖలో మోతె దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న తనకు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వలేదని మోతె శోభన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను పార్టీలోకి తీసుకొచ్చిన నాయకులు ఎమ్మెల్యేలయ్యారని తనకన్న చిన్న వారికి సైతం అందలం ఎక్కించారు కాని తన సేవలను అదిష్టానం గుర్తించలేదన్నారు. ఉద్యమంలో కష్టపడిన వారిని పూర్తిగా విస్మరించడం బాదకల్గిస్తుందన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ఇచ్చిన గుర్తింపు తమకు ఇవ్వకపోవడం లాద న్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు.



## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో

## దేవాలయ ద్వితీయ పుష్కర కుంభాభిషేకం

దేవరకొండ ఫిబ్రవరి 24 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవాలయ ద్వితీయ పుష్కర కుంభాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం బ్రహ్మశ్రీ రేవల్లి రాజు శర్మ చండీ ఉపవాసకులచే విద్యా గణపతి హెూమం స్వామి వారికి అర్చన నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలను ప్రతి ఒక్కరూ సందర్శించి పాపపుణ్యములను పారదోలడానికి దేవాలయమే మహా క్షేత్రం అని తెలిపారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 12 సంవత్సరాల క్రితం సందర్శించానని ఇక్కడ మహా గొప్ప దైవ దైవ స్వరూపులు నెలువై నిక్షిప్తమై ఉన్నారని తెలిపారు .ఇక్కడ దేవాలయంలో కోరిన కోరికలు నెరవేర్చే అయ్యప్ప స్వామి గొప్ప మహిమాన్వితమైనటువంటి స్వామిగా దేవాలయంలో ప్రతిష్టింత బడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి, అధ్యక్షులు పెండేం కార్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నీలరవికుమార్, కోశాధికారి చిలువేరు శ్రీనివాసులు, నీల సంజీవ్ కుమార్, నక్క వెంకటేష్ యాదవ్ ,గుమ్మకొండ రామ్ రెడ్డి, కొత్త సుబ్బారావు, చేరుపెల్లి యల్లయ్య జయలక్ష్మి, చిదేళ్ళ వెంకటేశ్వర్లు, చేపూరి భీష్మాచారి, కుక్కుడాల వెంకటేశ్వర్లు,వనం జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయి

## అనడంలో నిజం లేదు.... ఓయూ రిజిస్టర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 24.. సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయంటూ కొన్ని పత్రికల్లో వస్తున్న వార్తలు నిరాధారమైనవని ఉస్మానియా విశ్వవిద్యాలయం స్పష్టం చేసింది. యూజీసీ నిబంధనలకు అనుగుణంగానే పదోన్నతుల ప్రక్రియ జరిగిందని తేల్చి చెప్పింది. జీవో నంబర్ 15 అనుసరించి, యూజీసీ నియమనిబంధనలను తూచ తప్పకుండా పాటించామని రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ వివరించారు. సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయంటూ కొద్దిమంది రాద్ధాంతం చేయటం సరికాదని హితవు పలికారు. ఏవైనా అనుమానులుంటే.... యూజీసీ నిబంధనలను ఒకసారి పరిశీలించుకోవచ్చని సూచించారు. తప్పుడు సమాచారం వ్యాప్తి జరగటం ద్వారా ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్ఠకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యూజీసీ కేర్ లిస్ట్, స్కోపస్, పీర్ రివ్యూడ్ అనేవి ఆప్షన్లుగా ఉన్నప్పటికీ.... వాటి పేరుతో తప్పుడు ప్రచారం చేయటం సరికాదని విజ్ఞప్తి చేశారు. 2019 సెప్టెంబర్ 16వ తేదీన యూజీసీ విడుదల చేసిన పబ్లిక్ నోటిస్ ద్వారా పూర్వపు యూజీసీ కేర్ లిస్ట్ నిబంధనలను సవరించామని పేర్కొన్నట్లు తెలిపారు. కేవలం ఆర్టికల్స్ సంఖ్య కన్నా.... అధ్యాపకుల నాణ్యమైన పరిశోధనలను సెలక్షన్ కమిటీ పరిగణనలోకి తీసుకోవాలని యూజీసీ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతుల కోసం ప్రొఫెసర్ గా పదేళ్ల అనుభవంతో పాటు 10 పరిశోధనా పత్రాలు, వారి పర్యవేక్షణలో 2 పీహెచీలు అవార్డై ఉండాలని తెలిపారు. నోటిఫికేషన్ ప్రకారం ఆయా డిపార్ట్ మెంట్ల బీఓఎస్ నామినేట్ చేసిన ఇతర విశ్వవిద్యాలయాల సబ్జెక్ట్ నిపుణుల జాబితాను యూనివర్శిటీకి అందిస్తారని... అదే జాబితాను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత ఆయా నిపుణులు పదోన్నతుల ప్రక్రియలో పాల్గొంటారని వివరించారు. నిపుణులకు పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దస్త్రాలను పంపిస్తామని... వారి నివేదిక ఆధారంగానే అర్హత కలిగిన వారినే ఇంటర్వ్యూ,ఇంటరాక్షన్ కోసం పిలుస్తారని వెల్లడించారు. ఈ ప్రక్రియలో ఉపకులపతి చైర్మన్ గా, గవర్నర్ నామినీ సభ్యుడిగా, ఆయా విభాగాల్లో అర్హత కలిగిన డీన్లు, విభాగాధిపతులు, సోషల్ రిప్రజెంటేటివ్స్ మరియు బీఓఎస్ సూచించిన సబ్జెక్ట్ నిపుణులు భాగస్వాములుగా ఉంటారు. సెలక్షన్ ప్రక్రియలో కమిటీ ఇచ్చిన తుది నిర్ణయం ఆధారంగా జాబితా విడుదల చేస్తామని వివరించారు. 2019లో యూజీసీ ఇచ్చిన పబ్లిక్ నోటిస్ ప్రకారం సబ్జెక్ట్ నిపుణుల అభిప్రాయమే తుదినిర్ణయమని స్పష్టం చేశారు. ఓయూలో జరిగిన సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లోనూ యూజీసీ, హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల్లోని ప్రతి నిబంధనను పాటించామని రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం వ్యాప్తి పట్ల పత్రికా, మీడియా మిత్రులు అప్రమత్తంగా ఉండాలని.... ఏవైనా అనుమానాలుంటే అడ్మినిస్ట్రేటివ్ అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా రంగాల్లో ఎంతో మంది ప్రపంచ స్థాయి నాయకత్వాన్ని అందించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్టను కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



## ఇటివల మృతి చెందిన పుల్లాయగూడెం గ్రామ పంచాయతీ కార్మికుడు

## జోగు ముత్తయ్య కుటుంబానికి 50కిలోల బియ్యం అందచేత

## "కూరెళ్ళ కారోబార్ సూదగాని రమేష్ గౌడ్

## ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సహాయం"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పుల్లయిగుడెం గ్రామపంచాయతీ కార్మికుడు జోగు ముత్తయ్య కుటుంబానికి శనివారం రోజున కూరెళ్ళ గ్రామపంచాయతీ కార్మికులు 50 కిలోల బియ్యం ఆర్థిక సాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూరెళ్ల కారోబార్ సుధాగాని రమేష్, నార్కట్పల్లి యాదగిరి, గడ్డం ఐలయ్య, ముత్తయ్య, రాజు మచ్చగిరి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## పట్టు తప్పి ప్రయాణిస్తున్న డివికె

## బస్సు వెనుక చక్రాల కింద పడి వ్యక్తి మృతి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 24చింతపల్లి మండలం కురుమేడు గ్రామానికి చెందిన నాదిరి రమేష్ అనే వ్యక్తి బి.ఎన్.రెడ్డి లో సొంత ఊరికి వచ్చేందుకు బస్సులన్నీ సమ్మక్క సారక్క జాతరకు వెళ్ళినందున దేవరకొండ బస్సులో రద్దీ ఎక్కువగా ఉన్నా తప్పదని బస్సు ఎక్కారు. ప్రయాణంలో భాగంగా తుర్కయంజాల్ తులిప్స్ హెూటల్ వద్దకు రాగానే పట్టు తప్పి పడిపోయి అదే బస్సు కింద వెనక చక్రాల కింద పడి దుర్మరణం చెందడం జరిగింది . సంఘటన తెలుసుకున్న ఆదిభట్ల పోలీసులు భార్య నాదిరి రోజా ఫిర్యాదు మేరకు మృతదేహానికి పంచనామ నిర్వహించి ఇబ్రహీంపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని ఆదిభట్ల పోలీసులు తెలియజేయడం జరిగింది.

